న్యూస్ లెటర్

# మన్య ప్రగతి

ఆదివాసి ప్రజల సేవ మరియు అభివృద్ధి ధ్యేయం

*Save and Serve Indigenous people*



# Volume 1, (2014–2021)

# In This Issue


| | |
|---|---|
| మన్య ప్రగతి గురించి | 03 |
| వ్యవస్థాపక అధ్యక్షుడి సందేశం | 04 |
| వ్యవస్థాపకుడు వ్యక్తిగత పరిచయం | 06 |
| మన్య ప్రగతి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు | 08 |
| మన్య ప్రగతి సలహా సభ్యులు | 13 |
| మన్య రత్న అవార్డు | 17 |
| మన్య ప్రగతి సాధించిన విజయాలు | 21 |
| డిజిటల్ లెర్నింగ్ ఇన్నోవేషన్ క్లస్టర్స్ ఏర్పాటు | 21 |
| గ్రామీణ యూత్ ఫెస్టివల్ 2nd ఎడిషన్ | 22 |
| నేషనల్ ఇ–ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు | 28 |
| వర్చువల్ బయోడైవర్సిటీ ఏర్పాటు | 33 |
| ప్రపంచ ఆదివాసీ ప్రజల అంతర్జాతీయ దినోత్సవం | 34 |
| గ్రామీణ యూత్ ఫెస్టివల్ 1st ఎడిషన్ | 35 |
| గిరిజనుల విద్యా, ఉపాధి మరియు ఉన్నత చదువులపై సెమినార్ | 37 |
| వన్య ప్రాణుల సంరక్షణ దినోత్సవం | 34 |
| ప్రపంచ పర్యావరణ దినోత్సవం | 42 |
| మన్య ప్రగతి సాధించిన ముఖ్యమైన ఫలితాలు | 44 |

# మన్య ప్రగతి గురించి



మన్య ప్రగతి (మన్య = అటవిలోని ఆదివాసుల, అడవి భూమిలో ప్రారంభ కాలం నుండి లేదా ప్రాచీనకాల నివాసుల; ప్రగతి = అభివృద్ధి) గిరిజన ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వేతర సంస్థ (ఎన్జీఓ)గా పని చేస్తుంది, మరియు పర్యావరణం, జీవవైవిధ్యం, అటవీ పరిరక్షణ కోసం కృషి చేస్తుంది.

ఆదివాసి ప్రజలు ప్రకృతి పిల్లలుగా పుట్టి పెరుగుతారు, చారిత్రక దృక్కోణంలో, వారు చాలా భయంకరమైన దోపిడీకి గురయ్యారు, వారు ఆచరణాత్మకంగా అనేక పౌర-సౌకర్యాలకు దూరంగా ఉన్నారు, అలాగే అనేక శతాబ్దాలుగా ఆధునిక మరియు నాగరిక జీవన విధానాల నుండి వేరుచేయబడ్డారు.

మన్య ప్రగతి అనేది గిరిజన విద్య, సామాజిక, ఆర్థిక, సాంకేతిక, గ్రామీణాభివృద్ధి, గిరిజన హక్కులు, ఆరోగ్య సంరక్షణ, త్రాగునీరు, సంస్కృతి -సంప్రదాయాలు పరిరక్షణ కోసం కృషి చేస్తుంది. ప్రధానంగా గిరిజన ప్రజల ఉపాధి, వృత్తి మార్గదర్శకత్వం, అటవీ హక్కులు, గిరిజన ప్రజల అంతర్జాతీయ చట్టాలు, గిరిజన పథకాలు, పర్యావరణం, వాతావరణ మార్పు, గ్లోబల్ వార్మింగ్, జీవవైవిధ్యం పై అవగాహన కల్పించడంపై దృష్టి పెడుతుంది.

## మన్య ప్రగతి యొక్క ముఖ్య కార్యాచరణ :

1. గిరిజన సంస్కృతి, సంప్రదాయం, ఆచారాలు మరియు భాషను ఎలా కొనసాగించాలి?

2. గిరిజన అభివృద్ధిపై సాంకేతికతను ఎలా సమగ్రపరచాలి?

3. గిరిజన అటవీ ఆధారిత ఉత్పత్తులను మార్కెటింగ్ లేదా మూలధన ఆధారిత ఆర్థిక వ్యవస్థకు మెరుగుపరచడం ఎలా?

4. గిరిజనుల అటవీ నివాసం మరియు అటవీ సంరక్షణను ఎలా కాపాడుకోవాలి?

## మా లక్ష్యాలు

1.గిరిజన సంస్కృతి, సంప్రదాయం, ఆచారాలు మరియు భాషను నిలబెట్టడం

2. 45% గా ఉన్న గిరిజన అక్షరాస్యత రేటును నుంచి 100% కు ప్రోత్సహించడం

3. సాంకేతిక దృక్పథం, ఐటీ కెరీర్ వృద్ధి మరియు ఉన్నత చదువులపై , అధ్యయనాలపై వారికి అవగాహన కల్పించడం

4. గిరిజన హక్కులు, మరియు ఆరోగ్య సంరక్షణ గురించి వారికి అవగాహన కల్పించడం

5. వ్యవసాయ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడం మరియు గిరిజనులలో పేదరికాన్ని తగ్గించడం

6. అటవీ నిర్మూలనను తగ్గించడం మరియు అటవీప్రాంతాన్ని పెంచడం

8. వన్యప్రాణుల అంతరించిపోతున్న జాతుల రక్షణకు పర్యావరణ పరిరక్షణ.

# వ్యవస్థాపక అధ్యక్షుడి సందేశం

గిరిజన ప్రజలపై సానుకూల మార్పులు తీసుకురావడానికి మరియు వారి జీవన నాణ్యతను మెరుగుపరచడమే నా బలమైన దృక్పథం. గిరిజన ప్రజలూ భారత దేశపు పౌరులు మరియు ఈ దేశం మట్టిలో పుట్టి, పెరిగిన ప్రకృతి వారసులు. చారిత్రక దృక్కోణంలో వీరు చాలా దుర్భలమైన జీవన విధానాన్ని అవలంభిస్తూ వస్తున్నారు. అలాగే, ఆచరణాత్మకంగా అనేక పౌర-సౌకర్యాలను కోల్పోతున్నారు మరియు అనేక శతాబ్దాలుగా ఆధునిక మరియు నాగరిక జీవన విధానాల నుండి వేరుచేయబడ్డారు.

**గిరిజనులకు 100% విద్య, ఆరోగ్యం, త్రాగునీరు, మహిళల హక్కులు, పిల్లల సంరక్షణ, గిరిజన హక్కులు, వ్యవసాయ ఉద్యానవన పెంపకాలు, క్రీడలు, సాంస్కృతిక కళలు, సామాజిక, ఆర్థికంగా బలోపేతం చేయడానికి మా వంతుగా ప్రేమతో, ఆప్యాయతతో మరియు స్నేహపూర్వక విధానాలతో వారిని శాస్త్ర-సాంకేతిక, విజ్ఞానవంతులుగా అభివృద్ధి చెయ్యడమే మా ప్రముఖ ధ్యేయం.**

గిరిజనలు, అడవులతో ప్రాచీన కాలం నుంచి అవినాభావ సంబంధం ఉంది, అందుకే అటవీ పరిరక్షణ, జీవవైవిధ్యం, పర్యావరణ వ్యవస్థ పరిరక్షణ, జాతుల పరిరక్షణ, అటవీ నిర్మూలన తగ్గించడం మరియు సహజ ప్రకృతి దృశ్యాలను పెంచడం వంటి వాటిపై ఆదివాసీ ప్రజలను మార్గనిర్దేశం చేయ్యడం మా యొక్క మరొక ప్రధాన ప్రాధాన్యత.

దీనికి అనుగుణంగానే సెమినార్లు, సమావేశాలు, విద్యపై వర్క్‌షాప్‌లు, కెరీర్ మార్గదర్శకత్వం, గిరిజన హక్కులు, అటవీ హక్కులు, ఆదివాసీ ప్రజల అంతర్జాతీయ చట్టాలు పై ప్రజలను అవగాహన పరచడం మా బలమైన దృక్పథం.

మీ సహాయ-సహకారాలతో మరియు ప్రభుత్వ, ప్రైవేట్, జాతీయ మరియు అంతర్జాతీయ సముదాయం నూ ఉపయోగించడం ద్వారా మా లక్ష్యాలు సాధించగలమనే మా ప్రగాఢ నమ్మకం.



# వ్యవస్థాపకుడి వ్యక్తిగత పరిచయం

గేదెల రవి, ఎం.టెక్ ఐఐటిజి, (పి.హెచ్.డి ఐఐటిజి)

గేదెల రవి గారు బయోసైన్స్ విభాగంలో  అసిస్టెంట్ ప్రొఫెసర్‌గాను  కృష్ణా జిల్లా, రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ నూజివీడు లో  పనిచేస్తున్నారు, మరియు ప్రస్తుతం హెడ్ ఒఫ్ ద డిపార్ట్మెంట్ (18.02.2021) గా సేవలు అందిస్తున్నారు. ఇంతకుముందు సుమారు 2.5 సంత్సరాల కాలం పాటుగా విద్యార్థుల సంక్షేమానికి అసోసియేట్ డీన్‌గా పనిచేసారు (23.08.2018 to 26.02.2021).

ఇతను, నిరక్షరాస్యులైన పేద గిరిజన కుటుంబంలో జన్మించారు, తండ్రిని 17 వ సంత్సరంలో మలేరియా కారణంగా కోల్పోయారు. తల్లి  కాంతమ్మ మారుమూల గిరిజన గ్రామమైన పెద్దపల్లంకి వలస, సీతంపేట మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్లో నివాసం  ఉన్నారు. గేదెల రవి గారు, అదే గ్రామంలో చాలా పేలవమైన స్థితిలో విద్యను ప్రారంభించారు,  సామాజిక పరిస్థితులు మరియు ప్రజల జీవితాలను మార్చడంలో విద్య యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి ప్రేరేపించిన ఉపాధ్యాయులచే ప్రభావితమయ్యారు మరియు ప్రేరణ పొంది, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ గువాహటి (2011) నుండి మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.టెక్), ఆంధ్ర విశ్వవిద్యాలయం విశాఖపట్నం (2008) నుండి మాస్టర్ ఆఫ్ సైన్స్ (ఎం.ఎస్.సి), మరియు శ్రీ కృష్ణ దేవరాయ యూనివర్శిటీ ఆఫ్ సిల్వర్ నుండి బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ , సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ కళాశాల (APRDC) కర్నూలు (2006) నుంచి డిగ్రీ పొంది ఉన్నారు. అలాగే, భారత ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఆర్‌డి) నుంచి రెండేళ్లుగా పోస్టుగ్రాడ్యుయేట్స్ ఎంఎస్సీ, ఎంటెక్ ఫెలోషిప్లు పొందారు. ఐఐటి గువహతి (2011-12) లో సైన్స్ అండ్ టెక్నాలజీ, భారత ప్రభుత్వ ప్రాజెక్టులో ఒక సంవత్సరం కాలం పాటుగా జూనియర్ రీసెర్చ్ ఫెలోగా పనిచేశారు.

అదేసమయంలో జాతీయ ప్రసిద్ధ చెందిన విద్యాసంస్థల నుండి నాణ్యమైన ఉపాధ్యాయులను సేకరించే ఉద్దేశ్యంతో రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్, దేశవ్యాప్తంగా వివిధ

ఐఐటి సంస్థలలో క్యాంపస్ ఇంటర్వ్యూలను నిర్వహించింది. ఐఐటి గువహతి క్యాంపస్ ఇంటర్వ్యూలలో గేదెల రవి సెలెక్ట్ అయిన అభ్యర్థులలో ఒకరు, మరియు బయోసైన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియామకానికి ఎంపికయ్యారు(2012 . RGUKT నూజివీడు(2013)లో స్టూడెంట్ డెవలప్‌మెంట్ క్యాంపస్ యాక్టివిటీస్ సెల్ (ఎస్‌డిసిఎసి) సహ వ్యవస్థాపకుడు, ఇది విశ్వవిద్యాలయంలో అప్పటిలో ఒక చిన్న టెక్నికల్ యాక్టివిటీ సెల్, ఇప్పుడు! క్యాంపస్‌లోని విద్యార్థుల సాంకేతిక కార్యకలాపాల కేంద్రానికి పెద్ద వేదిక, దీనినే ఆదర్శంగా తీసుకుని, ఆదివాసీ గిరిజన ప్రజల అభివృద్ధి కోసం **మన్యప్రగతి** అనే ప్రభుత్వేతర సంస్థ (ఎన్జీఓ) స్థాపించి, వ్యవస్థాపక అధ్యక్షుడిగా 2014-2019 వరకు సేవలు అందిచారు. ప్రస్తుతం, మన్యప్రగతి 2020 నుంచి చైర్మన్ గా సేవలు అందిస్తున్నారు.

అలాగే, గిరిజన సాంస్కృతిక వారసత్వం పరిరక్షణ కోసం **నేషనల్ ఇ-గిరిజన మ్యూజియం ను 2020 లో** స్థాపించారు, జీవవైవిధ్యం - పరిరక్షణ పై ప్రజలకు అవగాహన కల్పించెందుకు **వర్చువల్ జీవవైవిధ్యమును** 2020 లో స్థాపించారు. గిరిజన సమాజ ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడానికి, మారుమూల గిరిజన కమ్యూనిటీ పాఠశాలలకు సాంకేతిక ఆధారిత **డిజిటల్ ఎడ్యుకేషన్ లెర్నింగ్ ఇన్నోవేషన్ క్లస్టర్లు** వేదికలను సృష్టించారు. మొదటి దశలో సంక్రాంతి పండుగ (15. 01.2021) నాడు **పద్దపల్లంకి వలస, సమరెల్లి, దోనుబాయి** మరియు **చిలగం** గ్రామలలో ప్రారంభించారు. ఇది ఎంఐ స్మార్ట్ (80 సెం.మీ) ఆండ్రాయిడ్ వెర్షన్ టీవీతో పైలట్ ప్రాజెక్టును ప్రారంభించి, విద్య మరియు సంబంధిత అన్ని సమాచారాలను అందుబాటులో ఉండే విధంగా ఫైబర్ నెట్‌వర్క్ ద్వారా రౌటర్‌ను ఉపయోగించి కనెక్ట్ చేశారు. **డిజిటల్ ఎడ్యుకేషన్ లెర్నింగ్ ఇన్నోవేషన్ క్లస్టర్లును** ద్వారా నేరుగా **130** (LKG నుంచి 5 వ తరగతి) మంది పిల్లలకు లబ్ధి చేకూరుంది.



ఈనాడు
epaper.eenadu.net

గిరిపుత్రులు పదో తరగతి చదివితే విశేషమే.. అలాంటిది ఎమ్మెస్సీ చదివితే గొప్ప విషయమే... మరి గేట్‌లో ర్యాంకు తెచ్చుకుని ఐఐటీలో ఎంటెక్ చదివితే అరుదైన విషయం.. ట్రిపుల్ ఐటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగం సంపాదించి, విద్యా ఉద్యోగ అవకాశాలపై ఎప్పటికప్పుడు వేల మంది గిరిజన యువతకు సమాచారం అందిస్తూ దిక్సూచిలా నిలిస్తే గొప్పే కదా.. కొండపోడు వ్యవసాయం నుంచి గిరిజన యువతకు కొండంత అండగా నిలిచి 'మన్యప్రగతి'ని కాంక్షిస్తున్నారు గేదెల రవి అనే యువకుడు.

–న్యూస్‌టుడే, సీతంపేట

గేదెల రవి

# అతనే.. ఓ సమాచార వేదిక..!

జిల్లాలోని సీతంపేట మండలం పెద్దపల్లంకివలస గిరిజన గ్రామానికి చెందిన గేదెల రవి చదువుకున్న గిరిజన యువతకు మేలు చేసేలా పదుల సంఖ్యలో వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసి సుమారు 2,500 మందికి విద్య, ఉద్యోగ, ఉపకార వేతనాలు, ఇతరత్రా సమాచారం ఎప్పటికప్పుడు అందించేలా పాటుపడుతున్నారు. పత్రికలు, విద్య, ఉద్యోగ సమాచారం, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ సమాచార పత్రిక, ఇలా ప్రతీది సేకరించి షేర్ చేస్తున్నారు. వివిధ జిల్లాలకు చెందిన గిరిజన యువత ఈ గ్రూపుల్లో ఉండడంతో ఒకరి నుంచి ఒకరికి అన్నట్లు సమాచారం విస్తరిస్తోంది.

## మన్య ప్రగతి ఓ మైలురాయి..

మన్య ప్రగతి పేరుతో ఒక అసోసియేషన్‌ను రవి ఏర్పాటు చేశారు. ఆదివాసీ ప్రజల సేవ, అభివృద్ధే ధ్యేయంగా దీన్ని రూపుదిద్దారు. మన్యప్రగతి.కామ్ వెబ్‌సైట్‌లో అనేక అంశాలు అందుబాటులో ఉంచారు. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు కాపాడడం, గిరిజన విద్య, ఉద్యోగ సమాచారం, గిరిజన హక్కులు, జీవ వైవిధ్యం కాపాడడం తదితర అంశాలు ఇందులో పొందుపర్చారు. దేశంలోని ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీ, ఇతర ఉన్నత విద్య, ఉద్యోగ సమాచారం అందుబాటులో ఉంచుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉపకార వేతనాలు, గిరిజన చట్టాలు, ఇలా ప్రతీది ఈ వెబ్‌సైట్ ద్వారా అందిస్తున్నారు.

## ఎన్నో కష్టాలకోర్చి..

కొండపోడు వ్యవసాయం చేసుకొని జీవనం సాగించే ముఖలింగం, కాంతమ్మ దంపతుల కుమారుడు రవి. వీరు కుమారుడిని ఎంతో కష్టపడి చదివించారు. తండ్రి మరణం, ఆర్థిక పరిస్థితులు అనుకూలించక మెడిసిన్ చదవాలనుకున్న కోరికను చంపుకొన్నారు. ఎన్నో కష్టాలకోర్చి ఏయూలో ఎంఎస్సీ పూర్తి చేశారు. గేట్‌లో ఉత్తమ ర్యాంకు సాధించి గౌహతి ఐఐటీలో ఎంటెక్ పూర్తి చేశారు. జూనియర్ రీసెర్చి ఫెలోషిప్ సాధించి ఆ పనిలో ఉండగానే 2012లో నూజివీడులోని ట్రిపుల్ ఐటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఎంపికయ్యారు.

## ఈ-ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు..

వెబ్‌సైట్‌లో భాగంగానే సుమారు 54 గిరిజన తెగల సంస్కృతి, సంప్రదాయాలు, పండగలు, కట్టుబాట్లు, గిరిజనులు వాడే పరికరాలు, సేకరించి నేషనల్ ఈ ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేశారు. భావితరాలకు సంస్కృతిని అందించడమే లక్ష్యంగా జీవ వైవిధ్య మ్యూజియం ఏర్పాటు చేసి 250 రకాల జీవరాశుల చిత్రాలు వర్చువల్ బయోడైవర్సిటీ రూపంలో ఏర్పాటు చేస్తున్నారు.

సామాజిక మాధ్యమాల ద్వారా గిరిజన యువతకు ఉద్యోగ, ఉపాధి వివరాలు

మన్యం ప్రగతికి కృషి చేస్తున్న ఆచార్యుడు

యువతకు అవగాహన సదస్సులు నిర్వహిస్తూ.(పాతచిత్రం)

## ఎందుకా ఆలోచన..

ప్రపంచ జనాభాలో ఆరుశాతంగా ఆదివాసీలు ఉండగా, నిరుపేదల్లో 15 శాతంగా ఉన్నారు. అంతేకాక 80 శాతం జీవ వైవిధ్యాన్ని కాపాడుతున్నది ఆదివాసీలు.. కానీ అత్యంత దుర్భరజీవనాన్ని గడుపుతున్నారు. ఉపాధిలేమి, పోషకాహారలోపం, నిరక్షరాస్యత, నిరుద్యోగం ఇలా పలు రుగ్మతలు వీరిని తరతరాలుగా వెంటాడుతున్నాయి. వీరు వీటి నుంచి బయటపడాలంటే విద్య ఒక్కటే మార్గమని భావించిన రవి గిరిజన యువతలో చైతన్యం తీసుకొస్తున్నారు. ఇందుకు సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకుని తనకున్న పరిజ్ఞానాన్ని నలుగురికీ పంచుతున్నారు.

## నా కష్టాలు మరొకరు పడకూడదని..

గేట్ అర్హత సాధించిన తర్వాత మౌఖిక, రాత పరీక్షకు వెళ్లే సమయంలో రైలు రిజర్వేషన్ చేయించుకోలేని దుస్థితి నాది. సాధారణ టిక్కెట్‌పై 52 గంటలు బోగీలో కింద పేపర్ వేసుకొని గువాహటికి ప్రయాణించాను. ఎమ్మెస్సీ ఏయూలో చదువుతున్న సమయంలో రూ.50 వేలు ఫీజు చెల్లించలేకపోవడంతో ధ్రువపత్రాలివ్వలేదు. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన మహిళా సంఘ సభ్యులు తమ సంఘం పేరిట దాచుకున్న డబ్బులు ఇచ్చి సహకరించారు. ఇలాంటి కష్టాలు గిరిజనులెవ్వరికీ రాకూడదనే నా వంతు సాయంగా ఇలా చేస్తున్నాను. రోజుకు సుమారు మూడు గంటల సమయం కేటాయించి అన్నిరకాల సమాచారాన్ని సేకరించి గిరిజన యువతకు అందజేసేలా చర్యలు చేపడుతున్నాను.

–గేదెల రవి, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఆర్జీయూకేటీ, నూజివీడు

Date : 30/12/2020 EditionName : ANDHRA PRADESH( SRIKAKULAM ) PageNo :

ఈ న్యూస్ వ్యవస్థాపకుడి శ్రమకు ప్రతి ఫల రూపం

# ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు

**ఆదివాసీల హక్కులు వ్యవహారాల కమిటీ**

ప్రొఫెసర్ డి.వి.జి. శంకర రావు, M.B.B.S, MD, మాజీ ఎంపి చైర్మన్

శ్రీ. బిడ్డిక ఆదినారాయణ, మాజీ జెడ్పిటిసి

శ్రీ. కూరంగి మన్మధరావు

శ్రీ. గెదేల కోటేశ్వ రావు, బి.ఎ.

శ్రీ. బిడ్డిక శ్రీను

శ్రీ. కుండంగి ప్రోమోడ్, బి.ఎస్.సి, బి.ఎడ్

శ్రీ. ఆరిక కృష్ణారావు, బి.ఏ, బి.ఎడ్

శ్రీ. పూయిక మన్మధరావు

శ్రీ. మండంగి కేశ్వరావు

శ్రీ. ఆరిక కుర్మారావు, బి.ఎస్.సి.

శ్రీ. మండంగి సుందరరావు

శ్రీ. నిమ్మక సుగ్రీవులు

**ఆదివాసీల భూముల వ్యవహారాల కమిటీ**

శ్రీ. కొండగోరి ధర్మరావు, డిప్యూటీ కలెక్టర్ (రీటర్డ) చైర్మన్

శ్రీ. పల్లరక లక్ష్మయ్య

శ్రీ. సవర మలయ్య, మాజీ ఎంపిపి

శ్రీ. నిమ్మక కృష్ణమూర్తి, హిందీ పండిట్

శ్రీ. గెదేల నాగేశ్వరరావు, వీఆర్ఓ

శ్రీ. నిమ్మక మహేష్, వీఆర్ఓ

శ్రీ. బిడ్డిక అప్పారావు

శ్రీ. తోరిక రవి, వీఆర్ఓ

**ఆదివాసీల భాషా వ్యవహారాల కమిటీ**

శ్రీ. గెదేల జనార్ధన రావు, బి.ఏ, బి.ఎడ్ చైర్మన్

శ్రీ. హిమారక రామస్వామి, టీచర్ (రిటైర్డ్)

శ్రీ. సవర తిరుపతి రావు, బి.ఏ, బి.ఎడ్

శ్రీ. మీనక ఉమమహేశ్వరరావు, బి.ఎస్.సి, డి.ఎడ్

శ్రీ. ఆరిక ఎర్రాయ్య, బి.ఏ, బి.ఎడ్

శ్రీ. మండంగి గౌరీ నాయుడు బి.ఏ.

**ఆదివాసీల  కల్చర్ హెరిటేజ్ వ్యవహారాల కమిటీ**

శ్రీ. ఆరిక బాస్కరా రావు (రుప్పాయి) చైర్మన్

శ్రీ. ఆరిక సుందరావు బి.ఏ, బి.ఎడ్

శ్రీ. సవర గంగారావు, మాజీ జిసిసి డైరెక్టర్

శ్రీ. ఆరిక భీమారావు, మాజీ సర్పంచ్

శ్రీ. నిమ్మక జగన్, ఎం.ఏ, బి.ఎడ్

శ్రీ. ఆరిక గంగారావు

శ్రీ. బిడ్డిక సన్యాసి

శ్రీ. కూరంగి రామినాయుడు

శ్రీ. మండంగి తిరుపతిరావు

శ్రీ. బిడ్డిక ముకుంద, బి.ఎ.

శ్రీ. బిడ్డిక నవీన్ బి.ఎ, డి.ఎడ్

శ్రీ. ఆరిక శ్రీను

**ఆదివాసీల అగ్రికల్చరల్ వ్యవహారాల కమిటీ**

శ్రీ. శ్రీ. తాడంగి జనార్ధనరావు, ఎగ్.బి.ఎస్.సి చైర్మన్

శ్రీ.  గేదెల రవి, ఎం.టెక్ (ఐఐటి జి), (పిహెచ్.డి ఐఐటి జి)

శ్రీ. మూటక నాగేశ్వరరావు, ఎం.ఏ, బి.ఎడ్

శ్రీ. బిడ్డిక ఉమమహేశ్వరరావు. బి.ఎస్.సి, బి.ఎడ్

శ్రీ. మీనక ఉమమహేశ్వరరావు. బి.ఎస్.సి, డి.ఎడ్

శ్రీ. గెదేలా సంతోష్, వ్యవసాయ డిప్లొమా

**ఆదివాసీల మహిళా వ్యవహారాల కమిటీ**

శ్రీమతి. బిడ్డిక దమయంతి నాయుడు, మాజీ సర్పంచ్, మాజీ ఎం.పి.టి.సి చైర్మన్

శ్రీమతి. బిడ్డిక నిరోష, బి.పి.టి

శ్రీమతి. జీలకర్ర సుందరమ్మ, ఉప. సర్పంచ్

శ్రీమతి. పల్లెరిక తిరుమల, బి.టెక్, ఎం.టెక్

శ్రీమతి. కూరంగి విజయ, బి.ఎ హిందీ పండిట్

శ్రీమతి. నిమ్మక శారద, ఎం.ఏ, బి.ఎడ్

శ్రీమతి. బిడ్డిక రేణుక, బి.టెక్

శ్రీమతి. బిడ్డిక రూపవతి

శ్రీమతి. సుబ్బమ్మ

శ్రీమతి. కూరంగి భారతి

## ప్రపంచ ఆదివాసీ ప్రజల దినోత్సవ సెలెబ్రేషన్ వ్యవహారాల కమిటీ

శ్రీ. మూటక అప్పలనాయుడు, బి.ఏ, బి.ఎడ్ చైర్మన్

శ్రీ. జాన్ ఫాస్టర్

శ్రీ. కొండగొర్రి సోమేశ్వరవు

శ్రీ. పూయిక చిరంజీవి, బి.ఏ, బి.ఎడ్

శ్రీ. కొండగొర్రి కేశ్వరావు

శ్రీ. నిమ్మక హిమాగిరి, బి.ఎస్.సి, బి.ఎడ్

శ్రీ. మీనక బాబురావు, బి.ఏ, బి.ఎడ్

శ్రీ. నిమ్మక చిరంజీవి, బి.ఎస్.సి.

శ్రీ. కూరంగి శరత్ బాబు, బి.ఎస్.సి.

శ్రీ. మీనక హరిబాబు, బి.ఎ.

## ఆదివాసీల ఉద్యోగుల వ్యవహారాల కమిటీ

శ్రీ. పాలక పురుషోతం, బి.ఏ, బి.ఎడ్ చైర్మన్

శ్రీ. పాలక నాగేశ్వరవు, బి.ఏ, బి.ఎడ్

శ్రీ. బిడ్డిక జగన్నాయకులూ, బి.ఏ, బి.ఎడ్

శ్రీ, కొండగొర్రి ప్రసాద్, బి.ఏ, బి.ఎడ్

శ్రీ. పూయిక చిన్నారావు, బి.ఏ, బి.ఎడ్

శ్రీ. మీనక కైలాషారావు, బి.ఏ, బి.ఎడ్

## ఆదివాసీల నిరోద్యోగుల వ్యవహారాల కమిటీ

శ్రీ. బిడ్డిక ఉమమహేశ్వరరావు. బి.ఎస్.సి, బి.ఎడ్ చైర్మన్

శ్రీ. మండంగి అనీల్, బి.కామ్, బి.ఎడ్

శ్రీ. బిడ్డిక సుబ్బారావు, బి.ఏ, బి.ఎడ్

శ్రీ. నిమ్మక రవి, బి.ఏ, డి.ఎడ్

శ్రీ. ఆరిక చిరంజీవి, బి.ఎ.

శ్రీ. మూటక మన్మధరావు, బి.ఎస్.సి, డి.ఎడ్

శ్రీ. ఆరిక గోపాల్, బి.ఏ, బి.ఎడ్

శ్రీ. బిడ్డిక రమేష్ బి.ఎ

శ్రీ. ఆరిక విజయకుమార్, బి.ఎ.

శ్రీ. మండంగి హరిబాబు బి.ఎ.

శ్రీ. నిమ్మక చిరంజీవి బి.ఏ, బి.ఎడ్

శ్రీ. బిడ్డిక చిన్నారావు, బి.ఎ.

**ఆదివాసీల క్రీడలు & సాంస్కృతిక వ్యవహారాల కమిటీ**

శ్రీ. మండంగి ప్రసాదరావు, బి.ఏ, బి.ఎడ్ చైర్మన్

శ్రీ. నిమ్మక రవి, బి.పి.ఎడ్

శ్రీ. మూటక జనార్ధనారావు, బి.పి.ఎడ్

శ్రీ. కూరంగి శ్రీనువాస రావు బి.పి.ఎడ్

శ్రీ. నిమ్మక కోటి, బి.పి.ఎడ్

శ్రీ. బిడ్డిక ధర్మరావు యు.జి.ఎడ్

శ్రీ. బిడ్డిక ధర్మరావు బి.పి.ఎడ్

శ్రీ. హిమారిక దిలీప్ బి.పి.ఎడ్

శ్రీ. ఆరిక రాజు బి.పి.ఎడ్

**ఆదివాసీల డిజిటల్ క్లాస్‌రూమ్ వ్యవహారాల కమిటీ**

శ్రీ. నిమ్మక కృష్ణారావు, పిజిహెచ్ఎం, ఎక్స్.ఎంఇఓ చైర్మన్

శ్రీ. నిమ్మక మురళి, బి.ఎస్.సి, బి.ఎడ్

శ్రీ. నిమ్మక లక్ష్మణారావు, బి.ఎస్.సి, బి.ఎడ్

శ్రీ. మీనక కొండలరావు, బి.ఏ, బి.ఎడ్

శ్రీ. బిడ్డిక అమ్మారావు,

శ్రీ. పాలక సింహాచలం, హిందీ పండిట్

శ్రీ. కూరంగి రామకృష్ణ, బి.ఎ.

**ఆదివాసీల టెక్నికల్ ఈవెంట్స్ & ఆర్ట్ వ్యవహారాల కమిటీ**

శ్రీ. మూటక నాగేశ్వరరావు, ఎం.ఏ, బి.ఎడ్ చైర్మన్

శ్రీ. హిమారక శ్రీను, బి.ఏ, డి.ఎడ్

శ్రీ. తాడంగి కృష్ణ, బి.ఎస్.సి, బి. ఎడ్

శ్రీ. బిడ్డిక బాలాజీ, బి.ఏ, డి.ఎడ్

శ్రీ. ఆరిక సునదరారావు, బి.టెక్

శ్రీ. మూటక వాసు, బి.టెక్

శ్రీ. మండంగి మహేష్, సాంకేతిక సహాయకుడు

శ్రీ. ఆరిక హరిబాబు, బి.ఎ.

శ్రీ. బిడ్డిక వసంత బి.టెక్

## ఆదివాసీల ఎన్విరాన్మెంట్, బయోడైవర్సిటీ మరియు ఫారెస్ట్ కన్జర్వేషన్ వ్యవహారాల కమిటీ

శ్రీ. కూరంగి వెంకునాయుడు మాజీ ఎంపిటిసి, సర్పంచ్ చైర్మన్

శ్రీ. పాలక రవి కుమార్, ఎం.ఎస్.సి.

శ్రీ. బిడ్డిక జయ ప్రకాష్, బి.ఏ, బి.ఎడ్

శ్రీ. కూరంగి ఆనందరావు, మాజీ సర్పంచ్

శ్రీ. మూటక శంకరరావు, ఆరోగ్య సహాయకుడు

శ్రీ. ఆరిక శంకరరావు, బి.ఏ, బి.ఎడ్

శ్రీ. కూరంగి రవి, ఎం.ఎస్.సి.

శ్రీ. ఆరిక స్వామినాయుడు, బి.ఏ, బి.ఎడ్

శ్రీ. మూటక కుప్పేశ్వర రావు, హెల్త్ అసిస్టెంట్

శ్రీ. ఆరిక భరత్ కుమార్, ఆరోగ్య సహాయకుడు

శ్రీ. ఆరిక ప్రసాద్, బి.ఎ.

శ్రీ. జీలకర్ర రవి, ఆరోగ్య సహాయకుడు

## ఆదివాసీల ఆర్ట్స్ వ్యవహారాల కమిటీ

శ్రీ. మీనక ఉమమహేశ్వరరావు, బి.ఎస్.సి, డి.ఎడ్ చైర్మన్

శ్రీ. మూటక నాగేశ్వరరావు, ఎం.ఏ, బి.ఎడ్

శ్రీ. గేదెల అఖిల్ బి.టెక్ (IIIT D & M, కర్నూల్)

శ్రీ. బిడ్డిక భారకి, బి.ఏ, బి.ఎడ్

## ఆదివాసీల విద్య & కెరీర్ వ్యవహారాల కమిటీ

శ్రీ. గేదెల రవి , ఎం.టెక్ (ఐఐటి జి), (పిహెచ్‌డి ఐఐటి జి) చైర్మన్

శ్రీ. పాలక కృష్ణ, బి.ఏ, బి.ఎడ్

శ్రీ. కూరంగి ధర్మారావు, బి.ఏ, బి.ఎడ్

శ్రీ. ఆరిక నోవరాజు, హిందీ పండిట్

శ్రీ. నిమ్మక పెద్దోడు, ఎం.ఏ, బి.ఎడ్

శ్రీ. పాలక రాజారావు, బి.ఎస్.సి బి.ఎడ్

శ్రీ. నిమ్మక కృష్ణారావు, ఎం.కామ్, బి.ఎడ్

శ్రీ. మూటక హేమసుందర్, బి.టెక్

శ్రీ. ఆరిక రంగారావు, బి.టెక్

# సలహా బోర్డు సభ్యులు

**వి. వెంకట రావు, పిహెచ్‌డి**

వెంకటరావు గారు, అమెరికాలోని బోస్టన్, హార్వర్డ్ మెడికల్ స్కూల్‌లో పోస్టుడాక్టోరల్ ఫెలోగా పనిచేస్తున్నారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయం నుండి యానిమల్ బయోటెక్నాలజీలో M.Sc మరియు Ph.D డిగ్రీ పట్టా పొందారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయం, భారత దేశం లో జాతీయ సంస్థాగత ర్యాంకింగ్ ముసాయిదాలోని విశ్వవిద్యాలయ కేటగిరీ ర్యాంకింగ్లో 6వ స్థానంలో ఉంది. మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ నుండి సీనియర్ మరియు జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ పొందారు. సిల్వర్ జూబ్లీ గవర్నమెంట్ కాలేజీ (ఎపిఆర్‌డిసి) కర్నూలు (2006), అనంతపురంలోని శ్రీ కృష్ణ దేవరాయల్ విశ్వవిద్యాలయం నుండి బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ డిగ్రీ పట్టాపొందారు.

ఇప్పుడు, గిరిజన మారుమూల ప్రాంతాలలో ఆదివాసీ ప్రజల అభివృద్ధి, విద్య మరియు సాంకేతిక పరిజ్ఞానం ఏకీకరణపై మార్గనిర్దేశం చేసేందుకు మన్య ప్రగతికి సలహా బోర్డు సభ్యుని (2018( గా చేరారు.

**పెరికా శ్యామ్, ఎం.టెక్**

పెరికా శ్యామ్ గారు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగం (2012), రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (RGUKT నుజీవిడ్) లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఇతను ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగంలో మాజీ విభాగం అధిపతి, మరియు RGUKT నూజివీడు లో మాజీ ఫైనాన్స్ అధికారిగా పనిచేశారు. ప్రస్తుతం, RGUKT నూజివీడు లో యాక్టింగ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గాను సేవల అందిస్తున్నారు. ఇతను, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఖరగ్ పూర్ (2011) నుండి మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.టెక్) పట్టా పొందారు. ఇతను RGUKT నూజివీడు (2013) లో స్టూడెంట్ డెవలప్‌మెంట్ క్యాంపస్ యాక్టివిటీస్ సెల్ (ఎస్‌డిసిఎసి) సహ వ్యవస్థాపకుడు, ఇది విశ్వవిద్యాలయంలో ఒక చిన్న టెక్నికల్ యాక్టివిటీ సెల్, ఇప్పుడు ఇది క్యాంపస్‌లోని విద్యార్థుల సాంకేతిక కార్యకలాపాల కేంద్రానికి పెద్ద వేదిక.

ఇప్పుడు, గిరిజన మారుమూల ప్రాంతాలలో ఆదివాసీ ప్రజల అభివృద్ధి, విద్య మరియు సాంకేతిక

పరిజ్ఞానం ఏకీకరణపై మార్గనిర్దేశం చేసేందుకు మన్య ప్రగతికి సలహా బోర్డు సభ్యుని (2018) గా చేరారు .

**బట్టిప్రోలు మధుసూధన రావు, ఎం.టెక్**

మధుసూధనరావు గారు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగం (2012), రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటి) తిరుచిరపల్లి (2011) నుండి మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.టెక్) డిగ్రీ పొందారు. అతను RGUKT నూజివీడు లోని విద్యార్థి అభివృద్ధి క్యాంపస్ కార్యకలాపాల సెల్ (ఎస్‌డిసిఎపి) లో బోర్డు సభ్యుడు.

ఇప్పుడు, గిరిజన మారుమూల ప్రాంతాలలో ఆదివాసీ ప్రజల అభివృద్ధి, విద్య మరియు సాంకేతిక పరిజ్ఞానం ఏకీకరణపై మార్గనిర్దేశం చేసేందుకు మన్య ప్రగతికి సలహా బోర్డు సభ్యుని గా 2018 లో చేరారు.

**ఇలయ్య డోంగారి, సి.ఎ**

ఇలయ్య గారు, చార్టర్డ్ అకౌంటెంట్ మరియు కంపెనీ సెక్రటరీ. ప్రస్తుతం ఒలివా లో CFO (చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్) గా ఉన్నారు. సిల్వర్ జూబ్లీ గవర్నమెంట్ కాలేజీ (ఎపిఆర్‌డిసి) కర్నూలు (2003) , శ్రీ కృష్ణ దేవరాయల్ విశ్వవిద్యాలయం నుండి బ్యాచిలర్ ఆఫ్ కామర్స్ డిగ్రీ పట్టా పొందారు. ఇతను, వరంగల్ గ్రామీణ జిల్లాకు చెందినవారు తెలుగు, ఇంగ్లీష్, హిందీ మరియు తమిళ భాషలపై పట్టు ఉన్నవారు.

ఇప్పుడు, ఇతను, గిరిజన మారుమూల ప్రాంతాలలో ఆదివాసీ ప్రజల అభివృద్ధికై మార్గనిర్దేశం చేసేందుకు మన్య ప్రగతికి సలహా బోర్డు సభ్యుని గా 2018 లో చేరారు.

**వినోద్ బాబు, ఎం.టెక్**

వినోద్ బాబు గారు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగం లో(2012) అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు విద్యార్థుల సంక్షేమ మాజీ డీన్ గాను రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్‌జియుకెటి నూజివీడు) లో పనిచేసారు . ఇతను, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఖరగ్పూర్ (2011) నుండి మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ (M.Tech) డిగ్రీ పట్టా పొందారు. ఆర్.జి.యు.కె.టి నూజివీడ్ క్యాంపస్‌లో సాంకేతిక, క్రీడలు, సాంస్కృతిక మరియు

విద్యార్థుల సంక్షేమంతో సహా అన్ని విద్యార్థి అభివృద్ధి క్యాంపస్ కార్యకలాపాలకు ఆయన చైర్మన్ గాను సేవలు అందించారు.

ఇప్పుడు, ఇతను గిరిజన మారుమూల ప్రాంతాలలో ఆదివాసీ ప్రజల అభివృద్ధి మరియు సాంకేతిక పరిజ్ఞానం యొక్క ఏకీకరణపై మార్గనిర్దేశం చేయడానికి మన్య ప్రగతికి సలహా బోర్డు సభ్యుని గా 2018 లో చేరారు.

**దాసరి వెంకట వేణు గోపాల్, పిహెచ్.డి**

వెంకట వేణు గోపాల్ గారు, మేనేజ్‌మెంట్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు, అసోసియేట్ డీన్ ఆఫ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ గాను, రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ లో పనిచేస్తున్నారు. M.A (2005), M.Phil (2009), మరియు Ph.D. డిగ్రీలను మనస్తత్వశాస్త్రం (2013)లో ఆంధ్ర విశ్వవిద్యాలయం పొంది ఉన్నారు. ఇప్పుడు, ఇతను ఆదివాసీ ప్రజల సాంఘిక-ఆర్థిక, గ్రామీణాభివృద్ధి, గిరిజన హక్కులు, సంస్కృతి మరియు కళలలో ఆదివాసీ ప్రజల అభివృద్ధికి మార్గనిర్దేశం చేసేందుకు మన్య ప్రగతి సలహా బోర్డు సభ్యుని గా 2018 లో చేరారు.

**చలపారెడ్డి సురేష్, పిహెచ్.డి**

సురేష్ గారు, అమెరికాలోని మేరీల్యాండ్‌లోని బెథెస్డాలోని నేషనల్ హ్యూమన్ జీనోమ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఎన్‌హెచ్‌జిఆర్ఐ) ఎన్ఐహెచ్‌లో **పోస్టుడాక్టోరల్ ఫెలో**గా పనిచేస్తున్నారు. ఇతను, M.Sc మరియు Ph.D. డిగ్రీ హైదరాబాద్ సెంట్రల్ విశ్వవిద్యాలయం నుంచి పొంది ఉన్నారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయం భారత దేశంలో జాతీయ సంస్థాగత ర్యాంకింగ్ ముసాయిదాలో విశ్వవిద్యాలయ కేటగిరీ ర్యాంకింగ్ విధానంలో 6వ స్థానంలో ఉంది. ఇతను, కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ & ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సిఎస్ఐఆర్) సైన్స్ అండ్ టెక్నాలజీ భారత ప్రభుత్వ మంత్రిత్వ శాఖ (ఎంహెచ్‌ఆర్డి) నుండి సీనియర్ మరియు జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ పొందారు. సిల్వర్ జూబ్లీ గవర్నమెంట్ కాలేజీ (ఎపిఆర్‌డిసి) కర్నూలు (2008) , శ్రీ కృష్ణ దేవరాయలు విశ్వవిద్యాలయం నుండి బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ డిగ్రీ పట్టా పొంది ఉన్నారు.

ఇప్పుడు, ఇతను ఆదివాసీ ప్రజల విద్యావ్యవస్థపై మార్గనిర్దేశం చేయడానికి మన్య ప్రగతి సలహా బోర్డు సభ్యునిగా 2018 లో చేరారు.

**లోక్‌నాధ రావు గుణపురు, పిహెచ్‌డి**

లోక్‌నాధ రావు గారు, కెనడాలోని ట్రూరోలోని డల్హౌసీ విశ్వవిద్యాలయంలో పోస్టుడాక్టోరల్ ఫెలోగా పనిచేస్తున్నారు. ఇతను, పిహెచ్‌డి డిగ్రీ  యూనివర్శిటీ కాలేజ్ డబ్లిన్, డబ్లిన్, ఐర్లాండ్ నుండి పట్టా పొంది ఉన్నారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ గువహతి (ఐఐటిజి) (2011) నుండి మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.టెక్)  డిగ్రీ పట్టా పొందారు. మానవ వనరుల అభివృద్ధి భారత ప్రభుత్వం మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఆర్‌డి) నుండి రెండేళ్లుగా పోస్ట్‌గ్రాడ్యుయేట్ ఫెలోషిప్ పొందారు.

ఇప్పుడు, ఇతను ఆదివాసీ ప్రజల విద్యావ్యవస్థపై మార్గనిర్దేశం చేయడానికి మన్య ప్రగతి సలహా బోర్డు సభ్యునిగా 2018లో చేరారు.

**ప్రసాద్ గోనుగుంట, పిహెచ్.డి**

ప్రసాద్ గారు, రీసెర్చ్ సైంటిస్ట్ కోవల్ ఎనర్జీ B.V, మరియు అతిథి పరిశోధకుడు TU డెల్ఫ్ట్, నెదర్లాండ్స్. ఇతను, పిహెచ్‌డి డిగ్రీ  రేడియేషన్ సైన్స్ అండ్ టెక్నాలజీ (RST), డెల్ఫ్ట్ యూనివర్శిటీ ఆఫ్ టెక్నాలజీ, నెదర్లాండ్స్ నుండి పట్టా  పొందిఉన్నారు. కెనడాలోని గ్వెల్ఫ్ విశ్వవిద్యాలయం, బయో-ప్రొడక్ట్స్ డిస్కవరీ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్ (బిడిడిసి) మరియు స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ నుండి మాస్టర్ డిగ్రీ పట్టా  పొంది ఉన్నారు.  ఇతను, పాండిచేరి సెంట్రల్ యూనివర్శిటీ, ఫిజిక్స్ లో M.Sc (ఫిజిక్స్) డిగ్రీ  పట్టా  పొంది ఉన్నారు. సిల్వర్ జూబ్లీ గవర్నమెంట్ కాలేజీ (ఎపిఆర్‌డిసి) కర్నూలు (2008), శ్రీ కృష్ణ దేవరాయల్ విశ్వవిద్యాలయం నుండి బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ డిగ్రీ నుండి పట్టా  పొంది ఉన్నారు.

ఇప్పుడు, ఇతను ఆదివాసీ ప్రజల విద్యావ్యవస్థపై మార్గనిర్దేశం చేయడానికి మన్య ప్రగతి సలహా బోర్డు సభ్యునిగా 2018 లో చేరారు.

# మన్య రత్న అవార్డు

ఆదివాసీ ప్రజలు భారతదేశపు చారిత్రక దృక్కోణంలో చాలా భయంకరమైన దోపిడీకి గురయ్యారు, ఆచరణాత్మకంగా అనేక పౌర-సౌకర్యాలను కోల్పోతూ వస్తున్నారు, అనేక శతాబ్దాలుగా ఆధునిక మరియు నాగరిక జీవన విధానాల నుండి వేరుచేయబడ్డారు. ఈ ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ, షెడ్యూల్డ్ తెగల ప్రజలు అనేక మంది సభ్యులు వివిధ రంగాలలో రాణించగలుగుతారు. ఇటువంటి విజయ గాథలను బహిరంగంగా గుర్తించాలి, తద్వారా సంబంధిత వ్యక్తులు గిరిజన జనాభా యొక్క భవిష్యత్తు తరాలకు రోల్ మోడల్స్ అవుతారు. గిరిజన ప్రజల బహుముఖ ప్రజ్ఞను అంగీకరించడానికి మరియు ప్రోత్సహించడానికి మన్య రత్న అవార్డు చాలా ప్రముఖ పాత్ర పోషిస్తుంది.

గిరిజన సమాజంలో నాయకత్వ అభివృద్ధిని ప్రోత్సహించడానికి మన్య ప్రగతి సంస్థ వార్షిక గిరిజన సాధన "**మన్య రత్న**" అవార్డు 2018న ప్రకటించింది. ఇది ఆదివాసీ సమాజానికి ముఖ్యమైన పురస్కారం, ఆదివాసీల ప్రయోజనాలు మరియు అభివృద్ధికి సహకరించిన గిరిజనకు ప్రజలకు మాత్రమే ఇవ్వబడుతుంది. గిరిజన ప్రజలు సాధించిన విజయాలు, గిరిజన సమాజాన్ని సానుకూలంగా ప్రభావితం చేస్తాయి మరియు వారి చుట్టూ ఉన్నవారిని ప్రగతి పథం వైపు ప్రేరేపిస్తాయి. ఈ మన్య రత్న అవార్డు అనేది విద్య, కళ, క్రీడ, ప్రజా సేవ, సాంస్కృతిక, సాంఘిక సేవ మరియు గిరిజన ప్రాంతంలోని మరే ఇతర ముఖ్యమైన రంగాల్లోనైనా వారు చేసిన విశేష కృషి కారణంగా ప్రత్యేక గుర్తింపు పొందిన వ్యక్తులకు ఇది ఇవ్వబడుతుంది.

మన్యరత్నకు అధికారిక సిఫార్సులు అవసరం లేదు. అవార్డుల సంఖ్య ఒక నిర్దిష్ట సంవత్సరంలో గరిష్టంగా **ఒకటికి** పరిమితం చేయబడింది. అవార్డుల కమిటీ నామినేషన్ రూపంలో అందించిన సమాచారం మరియు ఇతర ప్రామాణీకరించిన మూలాల ఆధారంగా అవార్డు గ్రహీతలను ఎంపిక చేస్తారు మన్యప్రగతి సంస్థ నియమించిన కమిటీ సభ్యులు ఎంపిక ప్రక్రియ రెండు దశలలో ఉంటుంది, మొదట దశ **స్క్రీనింగ్ కమిటీ** నామినీలను అంచనా వేస్తుంది. సిఫార్సులు తుది **ఎంపిక కమిటీకి** పంపబడతాయి మరియు అభ్యర్థిని ఎన్నుకోవటానికి దాని నిర్ణయమే తుది అవుతుంది.

ఎంపిక కోసం కఠినమైన ప్రమాణాలు లేదా ప్రశాంతమైన సూత్రం మన్య రత్న అవార్డు కమిటీ వర్తించనప్పటికీ, ఇది ఎంచుకునేటప్పుడు ఒక వ్యక్తి యొక్క జీవితకాలంలో సాధించిన విజయాలు

ఆదివాసీ ప్రజల సేవకు చెందిన అంశాలు అయి ఉండాలి. అటువంటి వ్యక్తికి ఈ పురస్కారం **'ప్రత్యేక సేవలకు'** గుర్తింపుగా ఇవ్వబడుతుంది, కేవలం సుదీర్ఘ సేవ కోసం కాదు, ఇది ఒక నిర్దిష్ట రంగంలో శ్రేష్ఠంగా ఉండాలి, ప్రమాణాలు ఎక్సలెన్స్ అయిఉండాలి, అనగా అసాధారణమైన మరియు విశిష్టమైన సేవ కోసం మాత్రమే.

ఈ అవార్డులో మన్య రత్న పతకం, ప్రశంసా పత్రం, సర్టిఫికేట్ మరియు మెమెంటో ఉంటాయి.

**1. ఎంపిక ప్రమాణం**

స్క్రీనింగ్ కమిటీ మరియు సెలక్షన్ కమిటీ మన్యరత్న అవార్డును తుది ఎంపిక క్రింది వ్యక్తులతో చేస్తుంది:

**2. a) స్క్రీనింగ్ / సెర్చ్ కమిటీ సభ్యులు**

1.మన్య ప్రగతి వైస్ చైర్మన్ –చైర్మన్

2.మన్య ప్రగతి వైస్ ప్రెసిడెంట్ – సభ్యుడు

3. మన్య ప్రగతి నామినీ (మహిళలు) –సభ్యుడు

4. మన్య ప్రగతి నామినీ (మహిళలు)– సభ్యుడు

5. మన్య ప్రగతి నామినీ –సభ్యుడు

6.మన్య ప్రగతి జాయింట్ – సెక్రటరీ – సభ్యుడు

7. మన్య ప్రగతి ట్రెజరీ సభ్యుడు

8. మన్య ప్రగతి కో–కన్వీనర్ –సభ్యుడు

9. మన్య ప్రగతి కన్వీనర్– కార్యదర్శి

**b) ఎంపిక కమిటీ సభ్యులు**

1.మన్య ప్రగతి చైర్మన్– చైర్మన్

2.మన్య ప్రగతి అధ్యక్షుడు –సభ్యుడు

3. మన్య ప్రగతి నామినీ (మహిళలు) –సభ్యుడు

4. మన్య ప్రగతి నామినీ –సభ్యుడు

5. మన్య ప్రగతి నామినీ –సభ్యుడు

6.మన్య ప్రగతి ప్రధాన కార్యదర్శి –కార్యదర్శి

ఈ ప్రక్రియ ద్వారా, మన్య ప్రగతి యొక్క ప్రమాణాలను ఎన్నుకోవడం, సంబంధిత రంగాలకు

చెందిన ఆదివాసీ నిపుణల నుంచి స్వీకరించిన దరఖాస్తులు మరియు నామినేషన్లను పరిశీలిస్తున్నారని నిర్ధారిస్తుంది.

**3. అర్హులు నామినేషన్లు ఇవ్వడానికి షరతులు:**

బి) నిర్దేశించిన ప్రో-ఫార్మాలో నామినేషన్లు స్వీకరించబడతాయి, ఏదైనా అసంపూర్ణంగా ఉన్నా, లేదా చివరి తేదీ తర్వాత పొందినవి పరిగణించబడవు.

సి) నామినేషన్లు సమాచారాన్ని అణచివేయడం లేదా తప్పుగా ఇవ్వడం వంటివి

అవార్డు మంజూరు కోసం తప్పుదోవ పట్టించే సమాచారం అనర్హమైనది.

5. ఒక సంవత్సరానికి సరైన నామినేషన్లు లేకపోతే అవార్డు ఇవ్వకూడదనే హక్కు మన్య ప్రగతికి ఉంది.

**నామినేషన్ కోసం ప్రో-ఫార్మాను** మన్య ప్రగతి వెబ్‌సైట్ www.manyapragathi.com నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

సాఫ్ట్ కాపీ, నామినేషన్లు మెయిల్ చేయవచ్చు లేదా హార్డ్ కాపీని పోస్ట్ ద్వారా పంపవచ్చు. ఎంట్రీలను మన్యా రత్న అవార్డుకు సంబంధించిన ఎంట్రీలతో వ్రాసి ఎన్వలప్లో సమర్పించాలి. నామినేషన్లను 2022 జూను 30 లోగా అధ్యక్షులు, మన్య ప్రగతి, సీధి గ్రామం, సమరెల్లి పోస్ట్, సీతాంపేట మండలం, శ్రీకాకుళం జిల్లా , ఆంధ్రప్రదేశ్– 532 460 కు చేరుకోవాలి.

**4. అవార్డుల తేదీ మరియు వేదిక:**

ఈ అవార్డును ప్రతి సంవత్సరం మన్య ప్రగతి నిర్దేశించిన తేదీన సీతాంపేట మండలం , శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్, భారతదేశంలో ఇవ్వబడుతుంది. , మరియు ప్రతి సంవత్సరం వేదికను ఆగస్టు 9 న ప్రపంచ ఆదివాసీ ప్రజల అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా సంస్థ నిర్ణయిస్తుంది. అవార్డును స్వీకరించడానికి అవార్డు గ్రహీతలు ఆహ్వానించబడతారు మరియు అతని / ఆమె చేసిన ప్రయాణ మరియు అనుమతించదగిన ఇతర ఖర్చులు తిరిగి చెల్లించబడతాయి.

**5. సాధారణ మార్గదర్శకాలు మరియు షరతులు.**

(ఎ) ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ ప్రజల దినోత్సవం సందర్భంగా అవార్డును ప్రధానం చేస్తారు.

(బి) అవార్డును వ్యక్తిగతంగా స్వీకరించడానికి అవార్డు గ్రహీతలు ఆహ్వానించబడతారు.

అవార్డు పొందినవారికి ఫస్ట్ క్లాస్ / ఎసి 2-టైర్ రైలు మరియు బస్సు ఛార్జీల ద్వారా టిఎ / డిఎ ఇవ్వబడుతుంది. లేడీ మరియు వికలాంగ అవార్డు గ్రహీతలు ఒక ఎస్కార్ట్ తీసుకురావడానికి

అర్హులు. అవార్డు గ్రహీతలతో సమానంగా వారికి టిఎ / డిఎ కూడా ఇవ్వబడుతుంది.
ఏదైనా వివాదం ఉంటే, మన్య ప్రగతి నిర్ణయం అంతిమంగా ఉంటుంది మరియు సాధారణంగా అవార్డు మరణానంతరం అందదు.

# మన్య ప్రగతి యొక్క కృషి మరియు సాధించిన ఫలితాలు

## 1. డిజిటల్ ఎడ్యుకేషన్ లెర్నింగ్ ఇన్నోవేషన్ క్లస్టర్ల ఏర్పాటు

కోవిడ్ 19 మహమ్మారి కారణంగా ప్రపంచ విద్యావ్యవస్థ తారుమారైంది. ఆన్‌లైన్ అభ్యాసం అనేది ప్రాథమిక విద్య నుండి పరిశోధన స్థాయి వరకు విస్తరించింది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కేంద్ర, నవోదయ కళాశాలలతో పాటు రాష్ట్ర స్థాయిలో అన్నింటిలోను ఆన్‌లైన్‌లో విద్య సాగుతుంది. వివిధ అధ్యయనాల ప్రకారం, మన దేశంలో 27 శాతం మంది పిల్లలకు కంప్యూటర్లు, ల్యాప్‌టాప్ లు మరియు స్మార్టు ఫోన్‌లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అందుబాటులో లేవు. గిరిజన ప్రాంతాల్లో పరిస్థితి మరింత ఘోరంగా ఉంది.
ఈ కారణంగా, గిరిజనుల అభివృద్ధి కోసం, డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్ ప్రాజెక్టును రూపొందించి మరియు నిధులను మన్య ప్రగతి వ్యవస్థాపకుడు మరియు చైర్మన్ గేదెల రవి గారు సమకూర్చారు అలాగే నాలుగు డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్‌లను ఏర్పాటు చేశారు. మొదటి దశ, సంక్రాంతి పండుగ (15. 01.2021) సందర్భం గాను పెద్దపల్లంకి వలస, సామరెల్లి, దోనుబాయి మరియు చిలగం గ్రామాల వద్ద ప్రారంభించాము. ఎంఐ స్మార్ట్ (80 సెం.మీ) ఆండ్రాయిడ్ టీవీ వెర్షన్‌తో పైలట్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించి మరియు అన్నీ రకాల విద్యా సమాచారం ఫైబర్ నెట్‌వర్క్ ద్వారా

రౌటర్‌ను కనెక్ట్ చేసి అందిచండం జరిగింది. విద్యావకాశాలు, జ్ఞానం మరియు సమాజ అవగాహనను పెంపొందటానికి భారతదేశ నూతన విద్యా విధానం 2020కి అనుగుణంగా దీనిని పైలట్ ప్రాజెక్టుగా రూపొందించారు. మారుమూల గిరిజన ప్రాంతాల విద్యార్థులకు ఆచరణాత్మక, బోధనాత్మక ఉపన్యాస శైలితో పాటు బొమ్మలు, దృశ్యాలు, బొమ్మలు, పట్టాలు మరియు రేఖాచిత్రాలతో దృష్టాంతాలతో బోధించినప్పుడు ఆన్‌లైన్ మార్గంలో నాణ్యమైన విద్య అందుతుంది.

ఈ డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్‌ల యొక్క ముఖ్య ఉద్దేశ్యం మారుమూల గిరిజన ప్రాంతాల్లో విద్యా సమాచారం అందించడం.

(1) ఎల్‌కెజి నుండి 12 వ తరగతి వరకు ఆన్‌లైన్ విద్య అవకాశాలను అందించడం, అలాగే గ్రాడ్యుయేషన్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు డిజిటల్ తరగతుల కోసం వాలంటీర్ B.Ed మరియు D.Ed అభ్యర్థులను తీసుకుని మరియు రోజుకు నాలుగు గంటలు, ఉదయం సెషన్‌లో రెండు గంటలు (LKG నుండి 5 వ తేదీ: ఉదయం 10 నుండి 12 గంటల వరకు) మధ్యాహ్నం సెషన్ (5 నుండి 10 వరకు: మధ్యాహ్నం 3 నుండి 5 వరకు) లో రెండు గంటలు పిల్లలకు అందుబాటులో ఉంచడానికి చర్యలు తీసుకుంటున్నాము .

(2) గ్రామాల నుండి IAS, గ్రూప్ -1, గ్రూప్- II, గ్రూప్- iii, బ్యాంకింగ్, సెమిస్టర్ పరీక్షలు మరియు ఇతర పోటీ పరీక్షలకు తయారీకి అవకాశాలను కల్పించడం.

(3) మారుమూల గిరిజన గ్రామాల్లో చాలా మందికి టీవీ అందుబాటులో లేదు. డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ప్రజలకు జ్ఞానం మరియు సమాజ అవగాహన పొందడానికి అవకాశాలను కల్పించడం.

**డిజిటల్ ఎడ్యుకేషన్ లెర్నింగ్ ఇన్నోవేషన్ క్లస్టర్లును** ద్వారా నేరుగా **130** (LKG నుంచి 5 వ తరగతి) మంది గిరిజన పిల్లలకు లబ్ది చేకూరుంది.



డిజిటల్ ఎడ్యుకేషన్ లెర్నింగ్ ఇన్నోవేషన్ క్లస్టర్స్ (15. 01.2021) పెదపల్లంకి వలస, సమరెల్లి, దోనుభాయి మరియు చిలగం గ్రామాల వద్ద ప్రారంభోత్సవం.

# గిరిజన గ్రామాల్లో డిజిటల్ ఎడ్యుకేషన్



**శిలిగాంలో డిజిటల్ ఎడ్యుకేషన్ సిస్టమ్ ప్రారంభిస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ రవి**

**సీతంపేట:** నూజివీడు ట్రిపుల్ ఐటీ అసిస్టెంట్ ప్రొఫెసర్, మన్యప్రగతి అసోసియేషన్ చైర్మన్ గేదెల రవి ఆద్వర్యంలో సీతంపేట మండలంలోని నాలుగు గిరిజన గ్రామాల్లో డిజిటల్ ఎడ్యుకేషన్ లెర్నింగ్ ఇన్నోవేషన్ క్లస్టర్లను శుక్రవారం ప్రారంభించారు. శిలిగాం, సామరెల్లి, పెదపల్లంకి వలస, దోనుబాయి గ్రామాల్లోని పాఠశాలల్లోని ఫైబర్ నెట్ సదుపాయం ఉండడంతో టీవీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త విద్యా విధానం –2020కి అనుగుణంగా విద్య, ఉద్యోగ, విజ్ఞాన, సమాజ అవగాహన పొందే విధంగా పైలట్ ప్రాజెక్టు రూపొందించామన్నారు. మారుమూల గిరిజన గూడల్లో ఉడే విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని ఆచరణాత్మక, బోధనా ప్రసంగ శైలితో పాటుగా బొమ్మలు, దృశ్యాలు, గణాంకాలు, పటాలు, రేఖా చిత్రాలు పొందుపర్చినట్లు తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం 5 నుంచి 10 గంటల వరకు, శనివారం , ఆదివారం పూర్తిస్థాయిలో ఆన్‌లైన్ కార్యక్రమాలు అందుబాటులో ఉంటాయన్నారు. అనంతరం సీది–సామరెల్లి దారిలో మూడెకరాల స్థలంలో క్రికెట్ మైదానాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మన్యప్రగతి అసోసియేషన్ ప్రెసిడెంట్ గేదెల జనార్దనరావు, సలహాదారులు పాలక పురుషోత్తం, ఎ.సుందరరావు, ఎం.ఉమామహేశ్వరరావు, బి.సుబ్బారావు, ఎం.అనిల్, ఎస్.కోటి పాల్గొన్నారు.

సాక్షి Sat, 16 January 2021
https://epaper.sakshi.com/c/57759843

ఈనాడు
epaper.eenadu.net

# మన్యం ప్రగతి మరో అడుగు ముందుకు..

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట మన్యం వాసుల కోసం మన్య ప్రగతి మరో అడుగు ముందుకేసింది. గిరిజన గ్రామాల్లో డిజిటల్ ఎడ్యుకేషన్ లెర్నింగ్ ఇన్నోవేషన్ క్లస్టర్స్(ఎంఐ టీవీస్ ఇంటిగ్రేషన్) ఏర్పాటు చేశారు. పెద్దపల్లంకివలస, సామరెల్లి, దోనుబాయి, శిలగాం గ్రామాల్లో శుక్రవారం వీటిని ప్రారంభించినట్లు మన్య ప్రగతి వ్యవస్థాపకులు గేదెల రవి తెలిపారు. ఆచరణాత్మక, బోధన ప్రసంగ శైలితో పాటు బొమ్మలు, దృశ్యాలు, గణాంకాలు, పట్టాలు, రేఖా చిత్రాలతో వివరించే ఆన్‌లైన్ విధానంలో ఈ క్లస్టర్స్ ఏర్పాటు చేశామన్నారు. గిరిజన యువత క్రీడా పోటీలు జరుపుకునేందుకు వీలుగా సీది, సామరెల్లి గ్రామాలకు మధ్యలో మన్య ప్రగతి ఆధ్వర్యంలో మైదానం తీర్చిదిద్దినట్లు గేదెల రవి పేర్కొన్నారు. మన్య ప్రగతి అధ్యక్షులు జి. జనార్ధనరావు, ఎం. ప్రసాదరావు, జి. మోహనరావు, హెచ్. రామస్వామి, బి. ఉమామహేశ్వరరావు, ఎ. భాస్కరరావు, కె. కేశవరావు, ఎం. ఉమామహేశ్వరరావు, ఎస్. కోటేశ్వరరావు, ఎం. అనిల్ తదితరులున్నారు.



ఎంఐ టీవీస్ ఇంటిగ్రేషన్‌ను ప్రారంభిస్తున్న మన్య ప్రగతి వ్యవస్థాపకుడు గేదెల రవి

Date : 16/01/2021 EditionName : ANDHRA PRADESH ( SRIKAKULAM ) PageNo : 04



# గిరిజన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణే ధ్యేయం

సీతంపేట, న్యూస్‌టుడే: ఆదివాసీ గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, పండగలు, భాష, ఆచార వ్యవహారాలు, హక్కులు, చట్టాల పరిరక్షణే ధ్యేయంగా మన్య ప్రగతి ముందుకు సాగుతుందని మన్య ప్రగతి అధ్యక్షుడు గేదెల జనార్దన రావు, ప్రతినిధి బిడ్డిక దమయంతినాయుడు అన్నారు. సీది గ్రామంలో ఆదివారం మన్య ప్రగతి కార్యనిర్వాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా జరిపేందుకు నిర్ణయించామన్నారు. మన్య రత్న అవార్డును అదే రోజు బహూకరించడం జరుగుతుందన్నారు. జీవో నంబర్ 3ని పునరుద్ధరించాలని సమావేశంలో నినదించారు. ప్రతినిధులు ఆరిక లక్ష్మయ్య, బి. దమయంతినాయుడు, కె.వెంకునాయుడు, హెచ్.రామస్వామి, పాలక పురుషోత్తం, జి.సుందరమ్మ, ఎ.సుందరావు, ఉమామహేష్, బి.అప్పారావు, బి.సుబ్బారావు, ఎం.అనిల్, ఎన్.కోటి తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దమయంతినాయుడు

ఈనాడు

epaper.eenadu.net

జాగులు అన్నారు. అధికారులతో ఆయన సమీక్షించారు.

సీతంపేట: జీవో నంబర్ 3ని సుప్రీంకోర్టు రద్దు చేయడం ద్వారా అటవీవాసులకు పెనుముప్పు కలగనుందని మన్య ప్రగతి చైర్మన్ గేదెల రవి, కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని వారు కోరారు.

Date : 19/05/2020 EditionName : ANDHRA PRADESH( SRIKAKULAM ) PageNo : Page 02

# 2. గ్రామీణ యూత్ ఫెస్టివల్ 2nd ఎడిషన్

మన్య ప్రగతి, గ్రామీణ యూత్ ఫెస్టివల్ (22. 02. 2020 నుండి 25.02.2020 వరకు) యువత మధ్య ఐక్యత, సోదరభావం, సమగ్రతలను తీసుకురావటం కోసం, శ్రీకాకులం జిల్లా, సీతంపేట మండలం, సీధి గ్రామంలో పోటీలు నిర్వహించడం జరిగింది. మొత్తం పాల్గొన్న జట్లు 22, మరియు మొత్తం 1100 మంది సభ్యులు పాల్గొనడం జరిగింది.



## జిల్లాస్థాయి వాలీబాల్ విజేత దోనుబాయి




విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎస్ఐ రామకృష్ణ


**సీతంపేట:** ఉగాది సందర్భంగా మన్య ప్రగతి అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో దోనుబాయి జట్టు విజయం సాధించింది. 40 టీమ్‌లు పాల్గొనగా వీరిలో దోనుబాయి-సీతంపేటల మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. దోనుబాయి విజేతగా నిలిచింది. కెప్టెన్ రవికి షీల్డ్, రూ.4 వేల నగదు బహుమతిని అందజేశారు. సీతంపేట జట్టుకు ద్వితీయ బహుమతిగా రూ.3000 నగదు, తృతీయ బహుమతిగా గుజ్జి జట్టుకు రూ.1500 నగదు, 4వ బహుమతిగా మీనకోట జట్టుకు రూ.1000 నగదు అందజేశారు. విజేతలకు ఎస్ఐ రామకృష్ణ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మన్యప్రగతి అసోసియేషన్ కమిటీ సభ్యులు జనార్ధనరావు, ఎం.అప్పలనాయుడు. బి.ప్రకాశ్, సుబ్బారావు, బి.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# 3. నేషనల్ ఇ–ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు

మన్య ప్రగతి, గిరిజన సంస్కృతి మరియు వారసత్వ సంరక్షణ కోసం అలాగే రాబోయే తరాల వారికి సంస్కృతి మరియు వారసత్వాన్ని కానుకగా అందించడం కోసం ఈ జాతీయ ఇ–గిరిజన మ్యూజియాన్ని (01.06. 2020) గేదెల రవి గారు స్వతహాగా ఏర్పాటు చెయ్యటం జరిగింది.








# ఇ-ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు

సీతంపేట, న్యూస్‌టుడే: మన్య ప్రగతి(ఎన్‌జీవో) ఆధ్వర్యంలో ఇ-ట్రైబల్ మ్యూజియం, ఇ-లెర్నింగ్ ఎడ్యుకేషన్ క్లబ్, ఇ-కెరీర్ క్లబ్‌లను అందుబాటులోకి తెచ్చినట్లు మన్య ప్రగతి ఛైర్మన్ గేదెల రవి, ప్రెసిడెంట్ గేదెల జనార్దనరావు, కార్యవర్గ సభ్యులు తెలిపారు. అన్ని రాష్ట్రాల్లోని ఆదివాసీ ప్రజల ఆచారాలు, సంప్రదాయాలు, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించాలనే ఉద్దేశంతోనే ఈ ఏర్పాటు చేశామన్నారు. ఇ-ట్రైబల్ ఆన్‌లైన్ మ్యూజియం ద్వారా భారతీయ ఆదివాసీ తెగలు, వివిధ గిరిజన సంస్కృతులు, సంప్రదాయాలు, పండగలు, జీవన శైలి మొదలైన పూర్తి సమాచారాన్ని అందిస్తుందన్నారు. గిరిజన ఉపకార వేతనాలు, పథకాలు తదితర అన్ని విషయాలు 'మన్యప్రగతి.కామ్' వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు.

సాక్షి 24|7


సోమవారం 1-6-2020

శ్రీకాకుళం

SRIKAKULAM

గరిష్ఠం 36.2°/కనిష్ఠం 31.0°


# ఆన్‌లైన్‌లో మన్య ప్రగతి






### మూడేళ్లు పట్టింది

మాది సీతంపేట ఏజెన్సీలోని సీది గ్రామం. గౌహతిలో ఎంఎస్సీ, ఎంటెక్, పీహెచ్‌డీ పూర్తి చేశాను. ప్రస్తుతం నూజివీడు ట్రిపుల్ ఐటీలో బయోసైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నాను. గత మూడేళ్లుగా ఈ వెబ్‌సైట్‌ను రూపొందించడంలో నిమగ్నమయ్యాను. గిరిజనులందరికీ ఉపయోగపడే విధంగా దీన్ని తయారు చేశాను. మన్య ప్రగతి అసోసియేషన్ అనే వెబ్‌సైట్‌లోకి వెళితే వివరాలు లభ్యమవుతాయి.

–గేదెల రవికుమార్, నూజివీడు ట్రిపుల్ ఐటీ అసిస్టెంట్ ప్రొఫెసర్

- గిరిజన సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా వెబ్‌సైట్ రూపకల్పన
- ట్రిపుల్ ఐటీ బయోసైన్స్ ప్రొఫెసర్ రవి కృషి ఫలితం
- మన్య ప్రగతి అసోసియేషన్ వెబ్‌సైట్‌లో విషయాల క్రోడీకరణ

**సీతంపేట:** గిరిజన సంస్కృతి.. వారు పండగలు జరుపుకునే విధానం.. వారి జీవనశైలి.. సమస్తం ఇప్పుడు ఆన్‌లైన్‌లో సాక్షాత్కరిస్తోంది. అంతేకాదు గిరిజన యువతకు ఉన్న విద్యా, ఉపాధి అవకాశాలు.. సాంకేతికతను వినియోగించుకునే విధానం.. ప్రపంచంలో ఉండే టాప్ యూనివర్సిటీల వివరాలు.. డిజిటల్ లైబ్రరీ వంటి 25 టూల్ లెర్నింగ్‌లు అందుబాటులోకి తీసుకువచ్చారు.. ఈ–ట్రైబల్ మ్యూజియం పేరిట నూజివీడు ట్రిపుల్ ఐటీ బయోసైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గేదెల రవి ఈ వెబ్‌సైట్‌ను రూపొందించారు. సీతంపేట మండలానికి చెందిన ఆయన మన్య ప్రగతి అసోసియేషన్ సౌజన్యంతో ఈ వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఈ వెబ్‌సైట్‌లో గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా చిత్రాలు ఉన్నాయి. సుమారు 15 రాష్ట్రాల్లో ఉండే వివిధ రకాల గిరిజన తెగల సమాచారాన్ని తయారు చేసి ఆన్‌లైన్‌లో పెట్టారు. ఈ కెరీర్, ఈ ట్రైబుల్ స్కాలర్ షిప్, ఈ–స్పోర్ట్స్ వంటివి ఈ వెబ్‌సైట్‌లో లభ్యమవుతాయి.

**యూనివర్సిటీల సమాచారం...**

ఐఐటీ ఖరగ్‌పూర్, రాయపూర్, గాంధీనగర్ తదితర యూనివర్సిటీల ఫ్యాకల్టీ, అక్కడ లభించే కోర్సులు, ఖాళీల వివరాలు అన్నీ ఈ వెబ్‌సైట్‌లో ఉన్నాయి. అలాగే ఆయా యూనివర్సిటీలు నిర్వహించే కోర్సులు పూర్తిస్థాయిలో ఉన్నాయి. ఎన్ఐటీ, ఎన్ఐఐటీ, ట్రిపుల్ ఐటీల

- మిగతా 2లో


సాక్షి శ్రీకాకుళం Mon, 01 June 2020
https://epaper.sakshi.com/c/52406697

# ఆన్‌లైన్‌లో మన్య ప్రగతి

▶మొదటిపేజీ తరువాయి

వివరాలున్నాయి. విద్యార్థులు, నిరుద్యోగులకు ఇవి ఎంతగానో ఉపయోగపడనున్నాయి. ప్రీమెట్రిక్ అండ్ పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, గిరిజన ప్రాంతాల్లో వృత్తివిద్యాకోర్సులు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల వివరాలు పొందుపరిచారు.

## సంక్షేమ కార్యక్రమాల వివరాలు

ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు, వాటి తీరుతెన్నుల వివరాలు పొందుపర్చారు. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ, పీఎంజీఎస్‌వై తదితర స్కీంల వివరాలు లభిస్తాయి. యూపీఎస్సీ, ఏపీపీఎస్సీ, ఎన్‌డీఏ, నీట్, క్లాట్, క్యాట్, ఎయిమ్స్, ఆర్‌ఆర్‌బీ, గేట్ వంటి వాటి గురించి విపులంగా వివరించారు.

### ఈ వెబ్ సైట్‌లో సమస్త సమాచారం



చదువుకున్న విద్యార్థులకు, నిరుద్యోగులకు, కావాల్సిన సమాచారం అందిస్తుంది. ఏపీ యూనివర్సిటీలు ఎక్కడ ఉన్నాయి, వాటిలో విద్య, ఉద్యోగ ఖాళీలు ఎన్ని ఉన్నాయనేది మొబైల్ ఉంటే తెలుసుకోవచ్చు. మారుమూల ప్రాంతాల్లో ఉండే మాకు ఎంతో ఉపయోగం. –ఆరిక శంకరరావు, సీతంపేట



# 4. వర్చువల్ బయోడైవర్శిటీ ఏర్పాటు

మన్య ప్రగతి (12.06.2020) వర్చువల్ బయోడైవర్శిటీ, జీవవైవిధ్యం మరియు వాటి సహజ ఆవాసాలలో రక్షణపై ప్రజలకు అవగాహన మరియు విద్యను సృష్టించడం కోసం గేదెల రవి గారు స్వతహాగా ఏర్పాటు చెయ్యటం జరిగింది.



# 5. ప్రపంచ ఆదివాసీ ప్రజల అంతర్జాతీయ దినోత్సవం సెలబ్రేషన్స్

ప్రపంచ ఆదివాసీ ప్రజల అంతర్జాతీయ దినోత్సవం ఆగస్టు 9, 2017 న ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా, సీతాంపేటలో మన్య ప్రగతి జిల్లా స్థాయి గిరిజన చిత్రలేఖన పోటీని నిర్వహించారు. అలాగే, ప్రపంచ ఆదివాసీల సమస్యలను మెరుగుపరచడానికి మరియు ఆదివాసీల హక్కులను గుర్తించడానికి ఇది జరుపుకుంటారు.






# ఘనంగా 'ప్రపంచ ఆదివాసి-గిరిజన దినోత్సవం

కోలాటం నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థినులు

### ప్రభుత్వ ఆస్తుల పంపిణీ

### గి.స.శాఖ విద్యా సంస్థల్లో ...

### స్టాల్స్ పరిశీలన



## డ్రాయింగ్ పోటీ విజేతలు

సీతంపేట : ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మన్యప్రగతి అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారి పేర్లను ఆ సంస్థ డైరెక్టర్ జి.రవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి 60 మంది హాజరయ్యారని తెలిపారు. సీనియర్స్‌లో మొదటి బహుమతి ఆరిక గౌరీష్‌కు రూ.4 వేలు, ద్వితీయ బహుమతి పి.క్రాంతికుమార్‌కు రూ.3 వేలు, తృతీయ బహుమతి పి.చంద్రమౌళికి రూ. 2 వేలు అందజేసినట్టు తెలిపారు. కన్సోలేషన్ బహుమతులు ఎస్.బారికి, ఉమాలకు రూ. వెయ్యి చొప్పున అందజేశామన్నారు. జూనియర్ విభాగంలో కె.ప్రేమ మోహన్ రూ.4 వేలు, ద్వితీయ బహుమతి జి.అఖిల్ రూ.3 వేలు, తృతీయ బహుమతి ఎస్.శ్రీను రూ.2 వేలు అందజేశామన్నారు. కన్సోలేషన్ బహుమతి ఎం.యుగంధర్‌కు రూ.వెయ్యి అందజేసినట్టు తెలిపారు. కలెక్టర్, ఎమ్మెల్యే తదితరులు చేతుల మీదుగా చెక్కులు అంద

# 6. గ్రామీణ యూత్ ఫెస్టివల్ 1st ఎడిషన్

మన్య ప్రగతి, గ్రామీణ యూత్ ఫెస్టివల్ (12.01.2016) యువత మధ్య ఇక్యత, సోదరభావం, సమగ్రత కోసం టేసుకురావటం కోసం, శ్రీకాకులం జిల్లా, సీతంపేట మండలం, సీధి గ్రామంలో పోటీలు నిర్వహించడం జరిగింది. మొత్తం పాల్గొన్న జట్టు 12, మరియు మొత్తం 800 మంది సభ్యులు పాల్గొనడం జరిగింది.





# వాలీబాల్ పోటీలు ప్రారంభం

సీతంపేట : మన్యప్రగతి అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాల మైదానంలో ఉగాది పర్వదినం పురస్కరించుకుని జిల్లా స్థాయి గిరిజన వాలీబాల్ పోటీలు ప్రారంభమయ్యాయి. క్రీడలను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఎన్.సత్యనారాయణ, దోనుబాయి ఎస్ఐ రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన యువత క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల ద్వారా మానసికోల్లాసం కలుగుతుందని చెప్పారు. సుమారు 40 వాలీబాల్ టీంలు పాల్గొన్నాయి. అంతకు ముందు కెరీర్‌గైడెన్స్ సెల్ ప్రారంభించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు బిడ్డిక దమయంతినాయుడు, మన్యప్రగతి అసోసియేషన్ ప్రతినిధులు జి.రవి, జి.జనార్ధనరావు, ఎ.సుందరరావు, ఎం.నాగేశ్వరరావు, టి.రామారావు, ఎం.అప్పలనాయుడు, బి.ప్రకాష్, ఎం.కొండలరావు, ఎన్.చిరంజీవి, ఎ.హరిబాబు, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఆరిక భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



వాలీబాల్ క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎస్ఐ రామకృష్ణ



క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగు

## 7. విద్య, ఉద్యోగం మరియు ఉన్నత విద్య పై సెమినార్

మన్య ప్రగతి 11–12 ఫిబ్రవరి,2017 , శ్రీకాకుళం జిల్లా, సీతాంపేటలోని గిరిజన 10, ఇంటర్, మరియు డిగ్రీ విద్యార్థులకు ఉపాధి మరియు ఉన్నత అధ్యయనాలపై రెండు రోజు పాటు సెమినార్ నిర్వహించారు. మొత్తం హాజరైన విద్యార్థులు సంఖ్య బాలురు 500 మరియు బాలిక 250 మంది.





Lecture on Educational Career planning, Employment and Higher studies
by




1.Importance of Education





# లక్ష్యాన్ని ఎంచుకుని ముందుకు సాగాలి

సీతంపేటలో మాట్లాడుతున్న గిరిజన ఐక్యవేదిక, తెదేపా నాయకురాలు బి.దమయంతినాయుడు

సీతంపేట, న్యూస్‌టుడే: గిరిజన యువత చదువుకునే రోజుల నుంచి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని ముందుకు సాగితే మంచి ఫలితాలు సాధించవచ్చని గిరిజన ఐక్యవేదిక, ఇతర నాయకులు పేర్కొన్నారు. సీతంపేటలోని సామాజిక భవనంలో మంగళవారం విద్యా సామర్థ్యాల పెంపు, ఉన్నత చదువులు, ఉద్యోగ అవకాశాలు అనే అంశంపై గిరిజన యువతకు అవగాహన సదస్సు(సెమినార్) నిర్వహించారు. మన్య ప్రగతి అసోసియేషన్ ఆధ్వర్యంలో పది, ఇంటర్, డిగ్రీ, తదితర చదువులు చదివిన గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు ఈ సెమినార్ జరిపారు. గిరిజన ఆదివాసీ ప్రజలు సమాజంలో వెనుకబడి ఉన్నారని, వారు శాస్త్ర, సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందుటకు గాను పలు ఇబ్బందులు పడుతున్నారని నాయకులు పేర్కొన్నారు. భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు మన్య ప్రగతి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ సెమినార్ జరుపుతున్నారన్నారు. ఆసక్తి ఉన్న రంగాలు తెలియజేస్తే భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక తయారు చేసి, పరిష్కార మార్గాలు అన్వేషించడం జరుగుతుందన్నారు. విద్యార్థిని, విద్యార్థుల సమస్యలు, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మన్య ప్రగతి అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గేదెల రవి, గేదెల జనార్ధనరావు, తెదేపా నాయకురాలు బి.దమయంతినాయుడు. గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బి.సత్యారావు, గిరిజన ఐక్య వేదిక నాయకులు ఆరిక భాస్కరరావు, కె.సుబ్బారావు, సోమయ్య, క్రిష్ణారావు, రాధమ్మ, మన్య ప్రగతి అసోసియేషన్ ప్రతినిధులు ఎం.అప్పలనాయుడు, పి.క్రిష్ణారావు, రామారావు, బాబూరావు, నీరజ, జగన్, నాగేశ్వరరావు, ప్రకాష్, సుందరరావు, చిరంజీవి, కొండలరావు, హరిబాబు పాల్గొన్నారు.

# 8. వన్య ప్రాణుల జాతుల దినోత్సవం

మన్యప్రగతి ఆద్వర్యం లో  అంతరించిపోతున్న జాతుల దినోత్సవం సందర్భంగా (మే 20, 2016) **చినకంభ గ్రామం**, సీతంపేట, శ్రీకాకుళం లో వేడుకలు మరియు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది .






# వన్య ప్రాణులను సంరక్షించండి




చిన్నకంబలో వన్య ప్రాణుల సంరక్షణపై అవగాహన ర్యాలీ

చిన్నకంబ(సీతంపేట), న్యూస్‌టుడే : అడవుల్లో సంచరించే వన్య ప్రాణులను ప్రతి ఒక్కరూ సంరక్షించాలని మన్య ప్రగతి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జి.రవి కోరారు. సీతంపేట మండలం చిన్నకంబ గ్రామంలో సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్యప్రాణులు అంతరించిపోకుండా కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అడవి జాతులను సంరక్షించాలని, వేటాడడం, ఇతర విధాలా హాని తలపెట్టరాదని, అలా చేసే వారిపై అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు. దీనికి సంబంధించి పోస్టర్లు, కరపత్రాల ద్వారా గిరిజనులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మన్య ప్రగతి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు జి.రవి, ఎం.నాగేశ్వరరావు, అప్పలనాయుడు, జి.జనార్ధనరావు, బి.దమయంతినాయుడు, బి.నీరజ, రామారావు, సుందరరావు, జగన్, మాజీ సర్పంచి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# వన్యప్రాణులను రక్షించండంటూ ర్యాలీ

చిన్నకంబ (సీతంపేట) : వన్యప్రాణి సంరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని చిన్నకంబలో మన్యప్రగతి అసోసియేషన్ ఆధ్వర్యంలో గిరిజనులు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు గేదల రవి మాట్లాడుతూ వన్యప్రాణులను అందరం కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. కొండ కోనల్లో అనేక అడవి జంతువులు ఉన్నాయని వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. ర్యాలీలో అసోసియేషన్ సభ్యులు ఎం.శంకరరావు, నాగేశ్వరరావు, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.




చిన్నకంబలో ర్యాలీ చేస్తున్న గిరిజనులు

# 9. ప్రపంచ పర్యావరణ దినోత్సవం

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా (5 జూన్ 2016) మన్యప్రగతి ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని జరుపుకున్నారు అలాగే మొక్కలు నాటడం జరిగింది .





# మన్య ప్రగతి (2014–2020) కృషి, సాధించిన ముఖ్యమైన ఫలితాలు

- మన్య ప్రగతి, 21.03.2014 న శ్రీకాకుళం లోని సీతంపేట వద్ద యువత సమగ్రత కోసం గ్రామీనా యువత ఉత్సవాన్ని నిర్వహించింది.
- మన్య ప్రగతి, 12.01.2016 న శ్రీకాకుళం, సీతాంపేటలో గిరిజన 10 వ తరగతి , ఇంటర్, మరియు డిగ్రీ విద్యార్థుల కోసం ఉపాధి మరియు ఉన్నత అధ్యయనాలపై సదస్సును నిర్వహించారు.
- మన్య ప్రగతి, గిరిజన బాలికల విద్య, ఉపాధి మరియు ఉన్నత అధ్యయనాలను బలోపేతం చేయడానికి కెరీర్ ప్రణాళిక, ఉపాధి మరియు ఉన్నత అధ్యయనాలపై రెండు రోజుల (ఫిబ్రవరి 13, 14) పాటు సెమినార్ నిర్వహించారు.
- మన్యప్రగతి, వన్య ప్రాణుల జాతుల దినోత్సవం సందర్భంగా (మే 20, 2016) సీన్యంపేట, శ్రీకాకుళం, మరియు ఆంధ్రప్రదేశ్‌లో వేడుకలు మరియు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు.
- మన్యప్రగతి, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా (జూన్ 5, 2016) ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా, సీతాంపేట మండలంలోని చినకంభ గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.
- మన్య ప్రగతి, ప్రపంచ ఆదివాసీ ప్రజల అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగాను (2017 ఆగస్టు 9) ఆంధ్రప్రదేశ్, శ్రీకాకుళం జిల్లా, సీతాంపేట మండలంలో జిల్లా స్థాయి గిరిజన పెయింటింగ్ పోటీని నిర్వహించారు. అలాగే, ఆదివాసీ హక్కులు, ఆదివాసీ ప్రజలు సాధించిన విజయాలను గూర్చి చర్చించడం జరిగింది .
- మన్య ప్రగతి, గ్రామీణ యూత్ ఫెస్టివల్ మూడు రోజులు పాటు (22. 02. 2020 నుండి 25.02.2020 వరకు యువత సమగ్రత, ఇక్యత, క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం కోసం, మరియు యువకుల జీవితంలో సానుకూల మార్పును తీసుకురావడం కోసం ఈ గ్రామీణ యూత్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నారు.
- మన్య ప్రగతి, గిరిజన సంస్కృతి మరియు వారసత్వ సంరక్షణ కోసం **జాతీయ ఇ-గిరిజన మ్యూజియం**

(01.06. 2020) స్థాపించారు .

- మన్య ప్రగతి, జీవవైవిధ్యం మరియు వాటి సహజ ఆవాసాలలో రక్షణపై ప్రజలకు అవగాహన మరియు విద్యను సృష్టించడానికి **వర్చువల్ జీవవైవిధ్యం**(12.06. 2020) ను స్థాపించబడింది.
- మన్య ప్రగతి, నాలుగు **డిజిటల్ ఎడ్యుకేషన్ లెర్నింగ్ ఇన్నోవేషన్ క్లస్టర్‌లు** ఏర్పాటు చేసింది. మొదటి దశ సంక్రాంతి పండుగ (15. 01.2021) సందర్భంగా పద్దపల్లంకి వలస, సమరెల్లి, దోనుబాయి మరియు చిలగం గ్రామాల వద్ద ప్రారంభించాము.

విద్య అవకాశాలు, జ్ఞానం మరియు సమాజ అవగాహనను పొందటానికి భారతదేశ నూతన విద్యా విధానం 2020 కి అనుగుణంగా ఈ పైలట్ ప్రాజెక్టును రూపొందించాము . మారుమూల గిరిజన ప్రాంతాల విద్యార్థులకు ఆచరణాత్మక, బోధనాత్మక ఉపన్యాస శైలితో పాటు బొమ్మలు, దృశ్యాలు, బొమ్మలు, పటాలు మరియు రేఖాచిత్రాలతో దృష్టాంతాలతో బోధించినప్పుడు ఆన్‌లైన్ మార్గంలో నాణ్యమైన విద్య అందించవచ్చు . ఈ **డిజిటల్ ఎడ్యుకేషన్ లెర్నింగ్ ఇన్నోవేషన్ క్లస్టర్లును** ద్వారా నేరుగా **130** (LKG నుంచి 5 వ తరగతి) మంది గిరిజన పిల్లలకు లబ్ది చేకూరుంది.

***మా లక్ష్యాలు ప్రతిష్టాత్మకమైనవి, నిబద్ధత గల సహచరుల సహాయం మరియు బలాలను ఉపయోగించడం అలాగే ప్రభుత్వ, ప్రైవేట్, జాతీయ మరియు అంతర్జాతీయ సమూహం ద్వారా మా లక్ష్యాలు సాధించగలమనే నమ్మకం ఉంది .***

---

**అడ్రెస్** : సీధి, సామరెల్లి, సీతంపేట, శ్రీకాకులం, ఆంధ్రప్రదేశ్–532460

**ఫోన్ నంబర్స్** : 7981410407, 8985562521;

**ఈమేల్ ఐడి**: manyapragathi@gmail.com,ravibio531@gmail.com